క్లుప్తంగా

రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

● కలెక్టర్ రాజాబాబు

కనిగిరిరూరల్: ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ పి.రాజాబాబు వైద్యాధికారులు ఆదేశించారు. సోమవారం సాయంత్రం స్థానిక సీహెచ్‌సీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి అన్ని విభాగాలను పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం కనిగిరి-పామూరు రోడ్డులో పీపీపీ విధానంలో రిజిస్ట్రేషన్ కార్యాలయం నూతన భవనానికి ఉచితంగా స్థలం ఇవ్వడంతో పాటు ఉచితంగా నిర్మిస్తున్న భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ కేశవర్ధన్‌రెడ్డి, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు కౌలుకు తీసుకోవద్దు

కొండపి: అధిక ధరలకు బ్యారెన్, భూములు కౌలుకు తీసుకోవద్దని వేలం నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ సూచించారు. స్థానిక వేలం కేంద్రంలో రైతులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. బోర్డు అనుమతించిన విస్తీర్ణంలోని సాగు చేయాలని సూచించారు. పొగాకు సాగు తగ్గించి ఆర్థికంగా లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని సూచించారు.

డిమాండ్లు పరిష్కరించాలని వినతి



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సచివాలయ ఉద్యోగులు

పామూరు: డిమాండ్ల పరిష్కారం కోరుతూ మండలంలోని గ్రామసచివాలయ ఉద్యోగులు సోమవారం డిప్యూటీ తహసీల్దార్ శివరామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీఓ కె.సుందరరామయ్యలకు వినతిపత్రం అందజేశారు. సంఘ నాయకులు మాట్లాడుతూ బకాయిలు తక్షణం చెల్లించేలా చూడాలని, సరైన జాబ్‌చార్ట్, అర్హతకు తగ్గ ప్రమోషన్ కల్పించాలని, ప్రొబేషన్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేయాలని కోరారు.

పొగాకు కనిష్ట ధర రూ.90



టంగుటూరు వేలం కేంద్రంలో వేలంలో పాల్గొన్న అధికారులు, కొనుగోలుదారులు

కొండపి: స్థానిక వేలం కేంద్రంలో సోమవారం జరిగిన వేలంలో కనిష్ట ధర రూ.90 పలికింది. వేలం కేంద్రానికి 1185 బేళ్లు రాగా 1034 బేళ్లను కొనుగోలు చేసి 151 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.335, సరాసరి ధర రూ.254.05గా నమోదైంది.

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రానికి 1057 బేళ్లు రాగా 913 బేళ్లను కొనుగోలు చేశారు. గరిష్ట ధర రూ.335, కనిష్ట ధర రూ.100, సరాసరి ధర రూ.305.40గా నమోదైంది.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

టంగుటూరు: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరిచేరవని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు అన్నారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పరిసరాలను శుభ్రం చేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని సూచించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 4 అర్జీలు

సింగరాయకొండ: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 4 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ రాజేష్ తెలిపారు. సర్వే చేయాలని మూడు, ఆస్తి వివాదాలకు సంబంధించి ఒక అర్జీ వచ్చినట్లు చెప్పారు. అంగన్‌వాడీ, ఇరిగేషన్‌తో పాటు మరో రెండు శాఖల అధికారులు మాత్రమే పాల్గొన్నారు. ఎంపీడీఓఓ, విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, ఏపీఎం, ఏపీఓ వంటి ముఖ్యశాఖల అధికారులు గైర్హాజరయ్యారు.

జరుగుమల్లి(సింగరాయకొండ): జరుగుమల్లి మండల రెవిన్యూ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరగకపోవడంపై ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయంలో ఫైబర్‌నెట్ పనిచేయకపోవటంతో గత మూడు వారాలుగా కార్యక్రమంనిర్వహించలేదు. తహసీల్దార్ మురళీకి ప్రభుత్వం దుర్గమ్మగుడిలో డ్యూటీ వేయటంతో కార్యక్రమం నిర్వహించాల్సిన డిప్యూటీ తహశీల్దార్ ఇతర పనులకు వెళ్లడంతో కార్యక్రమం ఎవ్వరూ నిర్వహించలేదు. మిగిలిన అధికారులెవ్వరూ హాజరు కాలేదు. దీంతో అర్జీదారులు నిరాశతో వెనుదిరిగారు.

కాసుల కోసం కక్కుర్తి

కార్పొరేట్ ఆస్పత్రులను తలదన్నేలా వసతులు. మెడికల్ దుకాణాలు, ల్యాబ్‌లు. అన్ని రకాల రోగాలకు వైద్యం. ఇలా ఒకటేంటి అన్నీ అక్కడ అందుబాటులో ఉంటాయి. అలా అని అవి ప్రైవేట్ వైద్యశాల అనుకుంటే పప్పులో కాలేసినట్లే. ప్రథమ చికిత్స కేంద్రాల పేరుతో పెట్టిన ఆర్‌ఎంపీ క్లినిక్‌లు. రోగుల అవసరాన్ని ఆసరాగా చేసుకొని పదుల సంఖ్యలో వెలుస్తున్న కేంద్రాలు నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలు తీస్తున్నాయి.



తనిఖీ చేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ(ఫైల్)



ఆర్‌ఎంపీల వద్ద వినియోగిస్తున్న కాలం చెల్లిన సెలైన్ బాటిల్



మావద్ద అన్ని రకాల వైద్య సేవలు లభించునంటూ బోర్డు



ఎక్సరే మిషన్‌తో పాటు క్లినిక్ నిర్వహిస్తున్న ఆర్‌ఎంపీ నిర్వాహకుడు

- వచ్చిరాని వైద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్న కొన్ని ఆర్‌ఎంపీ క్లినిక్‌లు
- కార్పొరేట్ వైద్యశాలను తలదన్నేలా ఆర్‌ఎంపీ క్లినిక్‌లు
- మండల కేంద్రాల్లో పదుల సంఖ్యలో..
- మామూళ్ల మత్తులో తూతూమంత్ర తనిఖీల్లో అధికారులు
- ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోని వైనం

సాక్షి టాస్క్‌ఫోర్స్:

నియోజకవర్గ కేంద్రమైన కొండపిలో ఆర్‌ఎంపీ క్లినిక్‌లు కార్పొరేట్ వైద్యశాలను తలదన్నేలా ఏర్పాటు చేశారు. ఈ క్లినిక్‌లు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి. కానీ నిబంధనలకు విరుద్ధంగా అన్నీ రోగాలకు వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలను తీస్తున్నాయి. పేరుకే ఆర్‌ఎంపీ క్లినిక్‌లైనా వీరి సంపాదన నెలకు రూ.లక్షల్లో ఉంటోంది.

పుట్టగొడుగుల్లా వెలుస్తున్నా..

నియోజకవర్గ కేంద్రమైన కొండపిలో దాదాపు 15 ఆర్‌ఎంపీ ప్రథమ చికిత్స కేంద్రాలు ఉన్నాయి. ప్రథమ చికిత్స కేంద్రంలో కేవలం ఫస్ట్ ఎయిడ్ చికిత్స మాత్రమే చేయాలి. కానీ కొండపిలోని ఈ కేంద్రాల్లో డాక్టర్ల తరహా వైద్యం చేస్తున్నారు. బోర్డులపై డాక్టర్ అని పేరు తగిలించుకొని అమాయక ప్రజలను మభ్యపెడుతున్నారు.

స్టెరాయిడ్స్, కాలం చెల్లిన మందులతో చికిత్స

క్లినిక్‌కు వచ్చే రోగులకు వెను వెంటనే తగ్గించాలని ఉద్దేశంతో స్టెరాయిడ్స్ వాడుతున్నారు. వెంటనే తగ్గడంతో వైద్యం బాగా చేస్తున్నారని ఉద్దేశంతో మిగతా ప్రజలకు తెలియజేయడంతో క్లినిక్ లకు బారులు తీరుతున్నారు. ఇదే అదునుగా భావించిన ఆర్‌ఎంపీలు బెడ్లు ఏర్పాటు చేసి సెలైన్లు కట్టడం, ల్యాబ్‌ల ఏర్పాటు చేసి క్లినిక్‌లు పరీక్షలు చేయడం, రోగులను అడ్మిట్ చేసుకుంటున్నారు. ఈ కేంద్రాల్లో మందుల దుకాణాలను సైతం ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవల ఒక క్లినిక్‌లో థైరాయిడ్ పరీక్ష చేయగా.. పాజిటివ్‌గా తేలింది. దీంతో సదరు వ్యక్తి ఆందోళనతో ఒంగోలులోని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో మళ్లీ పరీక్ష చేయించుకోగా థైరాయిడ్ లేనట్లు రిపోర్టు వచ్చింది. ఇలా లేని రోగాలను అంటగడుతూ వేలల్లో మందులు రాస్తూ ప్రజలను పీలిప్పి చేస్తున్నారు. ఒకటి రెండు కేంద్రాలు నెలకు రూ.లక్షల్లో సంపాదిస్తున్నారంటే వారు ప్రజలను ఏ విధంగా దోచుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు. ఎక్సరే, మందుల షాపులు తదితరాలు ఆర్‌ఎంపీలు నిర్వహిస్తుండడంతో తనిఖీలకు వచ్చిన అధికారులే అవాక్కవుతున్నారు.

24 గంటలూ అందుబాటులో అంటూ..

ఆర్‌ఎంపీలు 24 గంటలు అందుబాటులో ఉంటూ చిన్నపిల్లలకు, గ్యాస్ ట్రబుల్ షుగర్ తదితర రోగాలకు 24 గంటల వైద్యం చేస్తామని బోర్డులు పెడుతున్నారు. కానీ వారిపై అధికారులు వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ప్రథమ చికిత్స చేయాల్సిన వారు బెడ్లు వేసి సెలైన్లు కట్టి రక్త పరీక్షలు చేస్తున్నారు. తెలియక వచ్చిన అమాయక ప్రజల నుంచి వేలకు వేలు గుంజుతున్నారు. జ్వరంతో క్లినిక్‌కు వచ్చి సెలైన్లు కడుతూ అందులోనే ఇంజక్షన్ వేసి త్వరగా తగ్గిస్తామని స్టెరాయిడ్స్ వాడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కాలం చెల్లిన మందులను సైతం రోగులకు అంటగడుతున్నట్లు సమాచారం. రెండు రోజుల క్రితం డిప్యూటీ డీఎంహెచ్ఓ తనిఖీల్లో ఒక ఆర్‌ఎంపీ క్లినిక్‌లో కాలం చెల్లిన మందులు చిక్కాయి. అయినా ఇప్పటి వరకు ఆ క్లినిక్‌పై ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

తనిఖీలు చేస్తూ..జేబులు నింపుకుంటూ..

ఇటీవల ఎన్‌టీఆర్ సెంటర్ సమీపంలోని ఆర్‌ఎంపీ క్లినిక్‌లు చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. దీంతో వైద్య ఆరోగ్య శాఖాధికారులు స్థానికంగా ఉన్న క్లినిక్‌ల తనిఖీకి వచ్చి ఒంగోలు కార్యాలయానికి చెప్పి వెళ్లిపోయారు. అయితే ఏం జరుగుతుందో ..ఆ కేంద్రాల వైపు కన్నెత్తి చూసే వారు కరువవుతున్నారు. ప్రజల ప్రాణాలు పోతున్నా ఆ క్లినిక్‌లపై చర్యలు తీసుకోవడంలో అధికారులు ఎందుకు వెనుకంజ వేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని ఆర్‌ఎంపీ కేంద్రాలు నిబంధనలకు అనుసరించి నిర్వహించేలా చూడాలని కోరుతున్నారు.

రైతులకు యూరియా అందడం లేదు

● సర్వసభ్య సమావేశంలో ప్రశ్నించిన జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు

పొన్నలూరు: రైతులకు యూరియా అందించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు అధికారులను నిలదీశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై జెడ్పీటీసీ అధికారులను ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో అవసరమైన ప్రతి రైతుకి పార్టీలకు అతీతంగా యూరియా అందిస్తే నేటి కూటమి ప్రభుత్వం కేవలం టీడీపీ నాయకులు, కార్యకర్తలకు పేర్లు మాత్రమే నమోదు చేసుకొని అందిస్తూ మిగిలిన రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. అలాగే ఏడాదిన్నరగా ఓవీ రోడ్డు అస్తవ్యస్తంగా ఉండి తరచూ ప్రమాదాలు జరుగుతుంటే అధికారులు, ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు అర్హత లేకపోయినా కొందరికి పొజిషన్ పత్రాలు అందజేయడం వలన గ్రామాల్లో స్థలాలు దగ్గర గొడవలు జరుగుతన్నాయని ప్రశ్నించారు. కోటపాడు, సుంకిరెడ్డిపాలెంలో విద్యుత్ సమస్యలు ఉన్నా ఆ శాఖ అధికారులు స్పందించడం లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇసుక, మట్టి, బెల్ట్ షాపులు వంటి అవినీతి అంశాలపై జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు సమావేశంలో లేవనెత్తగా సమావేశంతో సంబంధం లేని కొంత మంది బయట వ్యక్తులు, టీడీపీ సానుభూతిపరులు గందరగోళం సృష్టించడానికి ప్రయత్నం చేయడం కొసమెరుపు. సమావేశంలో వైస్ ఎంపీపీ అనుమోలు శివయ్య, ఎంపీడీఓ సుజాత, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ‘డిజిటల్ బుక్’



హనుమంతునిపాడులో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నేతలు



సీఎస్‌పురంలో క్యూఆర్ కోడ్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నేతలు



పామూరులో క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నేతలు

సీఎస్‌పురం(పామూరు): కూటమి ప్రభుత్వ పాలనలో దౌర్జన్యాలు, అక్రమ అరెస్టులు పరాకాష్టకు చేరాయని జెడ్పీటీసీ మేకల శ్రీనివాసయాదవ్, వైస్ ఎంపీపీలు దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంవద్ద సోమవారం డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, సోషల్ మీడియా యాక్టివిస్టులను కక్షసాధింపులతో వేధిస్తోందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కార్యకర్తలకు అండగా ఉంటానని, అన్యాయంచేసిన ఎవరినీ వదలబోనని పార్టీ అధినేత, మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టంచేశారన్నారు. ఈ దిశగా అందరికీ అండగా ఉండేందుకు డిజిటల్ బుక్ ప్రవేశపెట్టారన్నారు. ఎవరికి అన్యాయం జరిగినా ×డిజిటల్ బుక్¶ లో నమోదుచేయవచ్చన్నారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి, భూమిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ భువనగిరి వెంకటయ్య, టీయూటీ జిల్లా అధ్యక్షుడు మితికాల గురవయ్య, చెరుకుపల్లి రాధాకృష్ణారెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, ఇర్ల బాలయ్య, మన్నేపల్లి పెద్దన్న, బైరెడ్డి తిరుపతిరెడ్డి, పాలుగుళ్ల నారాయణరెడ్డి, మర్రి రామయ్య, ఆంజనేయులు, పద్మనాభం, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

పామూరు: కూటమి పాలనలో అన్యాయానికి గురైన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజల కోసం డిజిటల్ బుక్‌ను ప్రవేశపెట్టారని పార్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కల్లూరి రామిరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్.సెంట్రింగ్‌చాంద్ బాషా అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం వైఎస్సార్‌సీపీ డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ శ్రేణులను ఇబ్బంది పెట్టే వారికి భవిష్యత్‌లో ఇబ్బందులు తప్పవన్నారు. ఎవరికి అన్యాయం జరిగినా డిజిటల్ బుక్‌లో నమోదుచేయవచ్చన్నారు. అంబటి కొండారెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, షేక్.గయాజ్, శ్రీరాం శ్రీను, టి.నాగేశ్వర రెడ్డి, మిరియం రామారావు, జీవీ నారాయణరెడ్డి, యంఏటీ నాయబ్‌రసూల్, షేక్.నాగూర్‌బాషా, షేక్.రసూల్, చింతంరెడ్డి బాలిరెడ్డి, షేక్.రసూల్‌ఖాన్, ఎస్.రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



వెలిగండ్లలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు

హనుమంతునిపాడు: వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్యకర్తల కోసం ప్రవేశపెట్టిన డిజిటల్ బుక్‌ను స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డిలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, రైతు సంఘ ప్రధాన కార్యదర్శి శ్యామల సాంబిరెడ్డి, వైస్ ఎంపీపీలు కొదమల బెంజి, రుద్రపాటి రాజు శోభ, మద్ది తిరుపతయ్య, కె.వెంకటకాశయ్య, సర్పంచ్ కత్తిరాజారావు, బాలాజీ, మల్లెల వెలుగొండయ్య, కొండారెడ్డి, వెంకటేశ్వర్లు, షేక ఖాసీం, బంకా నరసింహులు, జుటిక భాస్కర్, చక్రవర్తి శేఖర్, మేకల నాగరాజు పాల్గొన్నారు.

పొన్నలూరు: కూటమి ప్రభుత్వ పాలనలో అన్యాయానికి, అక్రమ అరెస్టులకు గురయ్యే సామాన్య ప్రజలకు, వైసీపీ కార్యకర్తలకు అండగా ఉండటం కోసమే డిజిటల్ బుక్‌ను ప్రారంభించారని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు అన్నారు. పొన్నలూరులో సోమవారం డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. పిల్లి తిరుపతిరెడ్డి, గడ్డం మాల్యాద్రి, కనపర్తి గోవిందమ్మ, అనుమోలు శివయ్య, గుత్తికొండ కళ్యాణి, గొడపేరు విజయ్, పిల్లి పోగు జీవన్‌కుమార్, దుద్దుగుంట శ్రీరాములరెడ్డి, యర్రా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొండపి: స్థానిక పొదిలి రోడ్డులోని పార్టీ కార్యాలయంలో డిజిటల్ బుక్‌ను పార్టీ మండల కన్వీనర్ బచ్చల కోటేశ్వరరావు ఆవిష్కరించారు. భువనగిరి సత్యానారాయణ, ఆళ్ల శ్రీనివాసరెడ్డి ,సుబ్బారావు, వెంకటేశ్వర రెడ్డి, కొర్నేలు, సుల్తాన్, చింతల వెంకటేశ్వర్లు, రామయ్య, రవీంద్రారెడ్డి, శ్రీను, చిన్నబ్బి తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్ల(కనిగిరిరూరల్): స్థానిక పార్టీ కార్యాలయంలో డిజిటల్ బుక్‌ను పార్టీ నాయకులు ఆవిష్కరించారు. పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి, యర్రబోయిన నాగూర్, గూడూరి అనిల్ బాబు, యేలిక నారాయణ, బొబ్బ వెంకటరెడ్డి, పొల్ల సుబ్రహ్మణ్యం, తాతపూడి సురేష్, మేడం ఆదినారాయణరెడ్డి, కుప్పనబోయిన వెంకట రామయ్య తదితరులు పాల్గొన్నారు.

సింగరాయకొండ: వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాలకు అండగా నిలిచేందుకే డిజిటల్ బుక్ ఉపయోగపడుతుందని పార్టీ మండల అధ్యక్షుడు మసనం వెంకట్రావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిజిటల్ బుక్ పోస్టర్, క్యూఆర్ కోడ్ ను ఆవిష్కరించారు. గొల్లపోతు గోవర్ధన్, చొప్పర వెంకన్న, సుదర్శి వెంకట్రావు, షేక్ మహమ్మద్‌బాషా, షేక్ సుల్తాన్, గాదంశెట్టి గుప్తా, కోమిట్ల వెంకారెడ్డి, పెరికాల సునీల్‌కుమార్, సోమిశెట్టి సురేష్, షేక్ పటేల్, షేక్ నౌషాద్, షేక్ కరీం, సయ్యద్ ఆబిద్ ఆలీ, సాయికోటి, గోళ్లమూడి అశోక్‌రెడ్డి, కేశవరపు కృష్ణారెడ్డి, బల్లెల ప్రభాకరరెడ్డి, వాయిల తాతయ్య, వాయిల పున్నయ్య, మిరియం సుధాకర్, సామంతుల శ్రీకాంత్‌రెడ్డి, నూకసాని ప్రసాద్, నాగచైతన్యరెడ్డి, భానురెడ్డి, నరేష్ తదితరులుపాల్గొన్నారు. అదే విధంగా జరుగుమల్లిలో పార్టీ మండల అధ్యక్షుడు పిన్నిక శ్రీనివాసుల ఆధ్వర్యంలో ఆవ్కిరించారు. బత్తిన మనోహర్, నర్సారెడ్డి, దగ్గుమాటి హనుమారెడ్డి, అంజిరెడ్డి, మారంరెడ్డి గంగాధర్‌రెడ్డి, ఎద్దుశ్రీను, చెన్నారెడ్డి మాలకొండయ్య, ఎల్లావుల శ్రీనివాస్‌రెడ్డి, చుండూరి సుబ్బారావు, మారంరెడ్డి మాధవరెడ్డి, రవిచంద్ర, ముప్పా శ్రీనివాసులు, పిన్నిక కోమలేష్ పాల్గొన్నారు.

టంగుటూరు: డిజిటల్ బుక్ పార్టీ శ్రేణులకు అండగా ఉంటుందని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు అన్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిజిటల్‌బుక్ క్యూ ఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరించారు. తన్నీరు వీరనారాయణ, దుగ్గిరాల పేర్రాజు, వలివర్తి శ్రీనివాసరాజు, పేరూరి కమలాకర్, కొమ్ము సురేంద్ర, దేవరపల్లి వరుణ్, పందిటి ఆశోక్, యాసిన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

మద్దిపూడి: స్థానిక పడమటి బజారులోని రామాలయం వద్ద డిజిటల్ బుక్ పోస్టర్‌ను పార్టీ మండల అధ్యక్షుడు ఇనుకొల్లు సుబ్బారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు గురిజాల రమేష్ ఇనుకొల్లు మాదిరెడ్డి, పల్లకి బసిరెడ్డి, గుడిపల్లి వీరాచారి, సన్నపరెడ్డి రామిరెడ్డి, ఇనుకొల్లు కృష్ణారెడ్డి, గురిజాల చిన్నా, కొండూరి చెంచిరెడ్డి, ఇనుకొల్లు వెంకట రామిరెడ్డి, గురిజాల కొండ్రు సునీల్, జాన్సన్, చిన్న సునీల్ పాల్గొన్నారు.



జరుగుమల్లిలో డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరణ..



పొన్నలూరులో డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరణ..



కొండపిలో డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరణ



సింగరాయకొండ లో డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరణ



మద్దిపూడిలో డిజిటల్ బుక్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు



టంగుటూరులో డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నేతలు

సమస్యలపై కలెక్టర్‌కు అర్జీలు

● రోడ్డు నిర్మాణం చేపట్టాలని వినతి

కనిగిరిరూరల్: మోడల్ స్కూల్ నుంచి జగనన్న కాలనీ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ ఇఫార్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిరుపేదలు 1500 ప్లాట్లు ఏర్పాటు చేసి జగనన్న కాలనీకి నామకరణం చేసి 1300 మంది పట్టాలు చేశామన్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో 250 మందికి పైగా ఇళ్లు నిర్మించుకొని ఉన్నారని చెప్పారు. ప్రస్తుతం మోడల్ స్కూల్ నుంచి జగనన్న కాలనీ వరకు రోడ్డు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరితగతిన రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదే విధంగా స్థానిక శివనగర్‌కాలనీలోని వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహానికి మరమ్మతులు చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

✦ ఎస్టీ కుటుంబాలకు ఇళ్ల పట్టాలివ్వాలని సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టర్ పి.రాజాబాబును కలిసి వినతిపత్రం అందజేశారు. పొగాకు బోర్డు వెనుక మూడేళ్లుగా 130 ఎస్టీ కుటుంబాలు గుడిసెలో నివసిస్తున్నారని, వారికి ఇళ్ల స్థలాలకు పట్టాలివ్వాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వై రవీంద్రబాబు, జీవీ రామారావు తదితరులుఉన్నారు.

భూ ఆక్రమణలపై సిట్ వేయాలి...

కనిగిరిలో భూ కబ్జాలపై సిట్ వేయాలని ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు పీసీ కేశవరావు, కె.ప్రసన్నలు కలెక్టర్‌ను కలిసి అర్జీ ఇచ్చారు. కనిగిరిలో భూ కబ్జాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని, వాగులు ఆక్రమిస్తున్నారని, సూరపాపిరెడ్డినగర్‌లో ప్రభుత్వ అవసరాలకు వదిలేసిన ప్లాట్లను సైతం అమ్మేశారని, అక్రమ వెంచర్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వినతి పత్రంలో పేర్కొన్నారు. పట్టణంలో సాగర్‌జలాలను పైప్‌లైన్ ద్వారా ప్రతి ఇంటికి ఇవ్వాలని, సూరాపాపిరెడ్డినగర్‌లో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, బస్టాఫ్ నిర్మించాలని, కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు పి.నరేంద్ర, ఆర్ ఏడుకొండలు, ప్రభుదాసు, అడివయ్య, ప్రసంగి, చెన్నకేశవులు, ఆదిలక్ష్మి, రత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీ నమస్తుభ్యం



వల్లూరులో సరస్వతి దేవిగా వల్లూరమ్మ



భైరవకోనలో మహిషాసుర మర్దని అలంకరణలో త్రిముఖ దుర్గాదేవి



పామూరులో సరస్వతీదేవిగా వాసవీమాత ఉత్సవ విగ్రహమూర్తి



పామూరులో విభూది అలంకరణలో వాసవీమాత మూలవిగ్రహమూర్తి



సరస్వతీ దేవి అలంకరణలో కామేపల్లి పోలేరమ్మతల్లి



భైరవకోనలోత్రిముఖదుర్గాదేవికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు అమ్మవారు సరస్వతిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు.

- సాక్షి నెట్‌వర్క్

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కందుకూరు డివిజన్
90102 24456
Office mail : sakshiongads@gmail.com